

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 6-7-2025 పేజీలు : 12




## ప్రభుత్వ ఉద్యోగం రాలేదని యువతి ఆత్మహత్య

హనుమకొండ జిల్లా పెద్దకోడెపాక గ్రామానికి చెందిన రావుల ప్రత్యూష (24) బీటెక్ పూర్తిచేసి రెండేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తోంది.

2లో...

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీ సోయం బాపూరావు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 05 , (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మాజీ ఎంపీ సోయం బాపూరావు మంత్రి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం బోథ్ నియోజవర్గానికి అదనంగా 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చెయ్యాలని మంత్రి కి మాజీ ఎంపీ సోయం బాపూరావు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. దింతో మంత్రి పొంగులేటి కి రాష్ట్ర ప్రభుత్వానికి బోథ్ నియోజవర్గ ప్రజల తరపున మాజీ ఎంపీ సోయం బాపూరావు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎంపీ సోయం బాపూరావు కుమారుడు సోయం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## స్టేట్ లెవెల్ స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేషన్ మీట్



హైదరాబాద్ MCRHRDలో స్టేట్ లెవెల్ స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్, డీజీపీ జితేందర్ తదితరులు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం.

ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వహకులను అభినందిస్తున్నా ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ "భరోసా" ప్రాజెక్టును తీసుకొచ్చింది. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యమని అన్నారు.

4లో...

## అంగవైకల్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త నడిపన్న కుమార్తెను పరామర్శించి, భరోసానిచ్చిన మంత్రి మండిపల్లి



సంబేపల్లి, జూలై 5 స్థానిక మండలం లోని రౌతుకుంట గ్రామానికి చెందిన బోయపల్లిలో గల టిడిపి కార్యకర్త నడిపన్న కుటుంబంలో పూర్తి అంగవైకల్యంతో గల కూతురు, రెండు కిడ్నీలు చెడిపోయిన కొడుకు ను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి, వారి వైద్యానికి కావలసిన ఆర్థిక సహాయం చేసి అలాగే వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే పతకాలని తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు ఆదేశించారు.

## గంజాయి విక్రయాలకు వలస "కార్మికులే" టార్గెట్

- నందిగామ పారిశ్రామిక వాడలో ఎక్సైజ్ పోలీసుల దాడులు.
- పోలీసుల అదుపులో గంజాయి విక్రయ నిర్వాహకుడు.
- ఎక్సైజ్ పోలీసుల చేతికి చిక్కిన గంజాయి చాక్లెట్లు.
- గంజాయి విలువ 3.5 లక్షలు.
- మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు
- ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి వెల్లడి.

10లో...

## సంక్షేమ వసతి బాలికల పాఠశాలల తనిఖీ

జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

12లో...

## అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి



- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి

7లో...

## విద్యార్థుల వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి: కలెక్టర్

తెలకపల్లి,జూలై 5(విజన్ ఆంధ్ర) విద్యార్థుల 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు పాఠశాల తరగతుల బోధనను పరిశీలించారు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ఏర్పాటు చేసిన టెలిఫోన్ సౌకర్యాన్ని పరిశీలించారు విద్యార్థుల వాష్ రూమ్ ల వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు, గురుకులాల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు పాఠశాల ఆవరణలో కలెక్టర్,ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, మొక్కలు నాటారు ప్రిన్సిపల్ లు ఏఆర్ లక్ష్మి, ప్రశాంతి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# జులై 9న దేశవ్యాప్త గ్రామీణ బంద్



- సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి
- ఎస్ కె ఎం. రాష్ట్ర కన్వీనర్ వి. ప్రభాకర్
- నాయకులు పెద్ది వెంకట్ రాములు కార్మిక కర్షక లోకానికి పిలుపు

9లో...

## ప్రభుత్వ ఉద్యోగం రాలేదని
# యువతి ఆత్మహత్య

హనుమకొండ జిల్లా పెద్దకోడెపాక గ్రామానికి చెందిన రావుల ప్రత్యూష (24) బీటెక్ పూర్తిచేసి రెండేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తోంది. ఉద్యోగాలకు ఎంట్రన్స్లు రాయగా, కొన్ని మార్కుల తేడాతో ఫలితం రాలేదు. దీంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో దూలానికి ఉరేసుకుంది.
కొద్దిసేపటికి అమ్మమ్మ లక్ష్మి చూసి భయంతో కేకలు వేసింది. చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే ప్రత్యూష మృతి చెందింది.
. హైడ్రాకు మరోసారి మొట్టికాయలు వేసిన తెలంగాణ హైకోర్టు
అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది, ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా అంటూ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు
సున్నం చెరువు వద్ద ఎలాంటి సర్వే నిర్వహించకుండా, నోటీసులు జారీ చేయకుండా, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి అక్రమ నిర్మాణాల పేరుతో ఇండ్లు కూల్చుతున్నారని హైకోర్టును ఆశ్రయించిన బాధితులు
ఈ పిటిషన్‌ను విచారిస్తూ అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని, పిటిషనర్లు సమర్పించిన పత్రాల్లో ఎలాంటి తప్పులు లేవని తేల్చి చెప్పిన హైకోర్టు
సున్నం చెరువు పునరుద్ధరణకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని, అప్పటివరకు సున్నం చెరువు వద్ద ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని హైడ్రాకు అదేశాలు జారీ చేసిన హైకోర్టు.
..

## కాణిపాకం శ్రీ స్వామి వారి సేవలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వారి కుటుంబం

కాణిపాకం, జూలై 05 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం
శ్రీ స్వామి వారిని దర్శించుకున్న అనంతపురం జిల్లా, రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత, మరియు వారి తనయుడు పరిటాల శ్రీరామ్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్,



ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, సూపర్డెంట్ వాసు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా జాతీయ రహదారి పనులు

## చిన్న పాటి వర్షాలకే భీటలు వారిని జాతీయ రహదారి



అల్లూరి జిల్లా,హుకుంపేట జులై 05 శనివారం : హుకుంపేట ప్రధాన రహదారి కి అనుకుని వున్నా నూతన జాతీయ రహదారి నిర్మాణం నాసిరకంగా ఉందని బీజేవైఎం అరకు పార్లమెంట్ నాయకులు ధ్వజమెత్తారు, శనివారం బీజేవైఎం నాయకులు జాతీయ రహదారి నీ పరిశీలించారు, అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాన్ని జాతీయ రహదారులతో అభివృద్ధి చెయ్యాలని కేంద్రం లో నరేంద్ర మోదీ నేతృత్వం లోని భారత ప్రభుత్వం అరకు నుంచి రాజమండ్రి మీదుగా భద్రచలం వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందన్నారు,అధికారుల పర్యవేక్షణ లోపం గా సంబంధిత గుత్తేదారు హుకుంపేట కు అనుకున్న వున్నా జాతీయ రహదారి నీ నాణ్యత లోపం గా నిర్మించారాని ఆరోపించారు, ఇటీవల కురిసిన చిన్న పాటి వర్షాలకే చాలా చోట్ల రోడ్డు బీటలు వారిందని తెలిపారు, క్వాలిటి కంట్రోల్ అధికారులు ఈ జాతీయ రహదారి నిర్మాణం ను ఒక్కసారి అయినా పరిశీలించారా అనీ ప్రశ్నించారు, జిల్లా కలెక్టర్ స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షం లో జాతీయ రోడ్డు, భవన నిర్మాణ శాఖ మంత్రిత్వ శాఖకు పిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లోరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత లేని కన్వీనర్ పై చర్యలు తీసుకోవాలి - మధు ప్రసాద్

అనంతపురం విద్య, జూలై 5 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎంజె పి స్కూళ్ళను పట్టించుకోకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆ కన్వీనర్ పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంజెపి పాఠశాలలు అంటేనే విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి ఎంతో మంచి పేరు ఉందని అలాంటి పాఠశాలలను పట్టించుకోకుండా విద్య, మౌలిక వసతులు, విద్యార్థుల క్రమశిక్షనతో పాటు పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన ఆ కన్వీనర్ పై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటినుంచి ఆ కన్వీనర్ ఒక్క పాఠశాలకు మాత్రమే పరిమితమయ్యారే తప్ప, మిగిలిన ఏ పాఠశాలను, విద్యార్థులను కనీసం సందర్శించిన పాపను పోలేదని ఆ కన్వీనర్ నిర్లక్ష్య వైఖరితో ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు మౌలిక వసతులు కరువై సమస్యలు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. విద్యార్థులు అనేక సమస్యలు పడుతున్నప్పటికీ సంబంధిత ఎంజెపి కన్వీనర్ స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రతి చిన్న విషయాలను కూడా పరిష్కారం చేయకుండా రాష్ట్ర ఉన్నతాధికారులపై నెట్టేస్తూ బాధ్యతలను మరిచి, పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న అసమర్ధత కన్వీనర్ను తొలగించి మంచి కన్వీనర్ ను నియమించి విద్యార్థుల శ్రేయస్సుకు సహకరించాలని మధు ప్రసాద్ రాష్ట్ర ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.



విద్యార్థుల బదిలీలు సైతం తమ చేతిలో ఏమీ లేదని, ఏదైనా సరే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావాలని తాము కూడా రాష్ట్ర అధికారులకు ఈ విద్యార్థుల బదిలీల విషయమై ఎన్నిసార్లు మొరపెట్టిన పట్టించుకోలేదని ఓ రాష్ట్ర ద్వితీయ శ్రేణి అధికారిపై నెట్టడం ఎంతవరకు సమంజసమని మధు ప్రసాద్ మండిపడ్డారు. జిల్లాలోని ఎం జెపి జిల్లా కన్వీనర్ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించాల్సిన అధికారి నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని తక్షణమే ఉన్నతాధికారులు విధులపట్ల బాధ్యతరహితంగా వ్యవహరిస్తూ విద్యార్థుల మౌలిక వసతులను, వారి బాగోగులను పరిష్కరించడంలో విఫలమైన అధికారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మధు ప్రసాద్ కోరారు.

# 10 సంవత్సరాల మైనర్ బాలికను రేప్

## పై కేసులో 47 సం.ల ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.5000/- జరిమానా విధించిన చిత్తూరు జిల్లా ప్రత్యేక పోక్సో కోర్ట్

చిత్తూరు, జూలై 05 ( విజన్ ఆంధ్ర ) ఈ దినం అనగా 04-07-2025 వ తేదీన 20-07-2020 వ తేదీన సోమల మండలం, చింతలవారి పల్లి గ్రామంలో నివాసముంటున్న ముద్దాయి రామకృష్ణ అదే గ్రామానికి చెందిన 10 సంవత్సరాల బాలికను రేప్ చేసిన కేసులో ముద్దాయి రామకృష్ణ కు 20 సం.ల జైలు శిక్ష విధించిన చిత్తూరు పోక్సో కోర్ట్ జడ్జ్ ఎన్.శంకర్ రావు
కేసు వివరాలు :
చిత్తూరు జిల్లా, సోమల మండలంలోని చింతలవారిపల్లి గ్రామానికి చెందిన అంజప్ప తన కుటుంబంతో నివాసముంటున్నాడు. అదే గ్రామానికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి కూడా అక్కడే నివసించేవాడు.
2020 జూలై 20వ తేదీ మధ్యాహ్న సమయంలో, ముద్దాయి రామకృష్ణ మద్యం సేవించి ఇంటికి తిరుగుపోతుండగా, అంజప్ప ఇంటి ముందు ఆడుకుంటున్న అంజప్ప కుమార్తెను చూసి, తాను కోరిక తీర్చుకోవాలని ఉద్దేశంతో మోసపూరిత మాటలతో ఆమెను ప్రేరేపించి, పక్కనే ఉన్న శిథిలమైన ఇంట్లోకి తీసుకెళ్లాడు. బాలిక ప్రతిఘటించగా ఆమెను బెదిరించి, ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.
2020 జూలై 21వ తేదీన బాలిక తన చెల్లికి జరిగిన విషయం చెప్పగా, ఆమె తల్లి దానిని తెలుసుకుని తన కుమార్తెను పరిశీలించగా, శరీరంపై గాయాలు మరియు వాపులు కనిపించాయి. దీనిపై అదే రోజు ఆ బాలిక తల్లి సోమల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అప్పటి సోమల ఎస్ఐ లక్ష్మీకాంత్ సీర్.నెంబర్ . 96-2020 యు/%ంవషె. 342, 376 (2) (అ%), 506 ఐపీసీ, %ూవష%. 6 ఆర్ /డబల్యూ 5 (ఎం) అఫ్ పోకసో యాక్ట్ :-2012. కింద కేసు నమోదు చేసి బాలికను పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి కి పంపడం జరిగింది. అప్పటి దిశా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ బాబుప్రసాద్ దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి, నేరం జరిగిన సమయంలో బాధిత చిన్నారి ధరించిన వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులో నిందితుడిని 24-07-2020 న మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో సదుం - సోమల రోడ్డుపై, సూరయ్యగారిపల్లి బస్టాప్ వద్ద, సోమల మండలంలోని ఎస్.నదింపల్లి గ్రామ సరిహద్దులో అరెస్ట్ చేశారు. నిందితుడు నేరం సమయంలో ధరించినట్టు చెప్పిన వస్త్రాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది.
దర్యాప్తు అనంతరం, ఈ రోజు 04-07-2025 న చిత్తూరు జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టులో కేసు విచారణ ముగిసి ఈరోజు తీర్పును ప్రకటించిన న్యాయమూర్తి %శ్రీ% ఎన్.శంకర్ రావు, చిన్నారిని రేప్ చేసిన నేరాన్ని నిరూపించిన ఆధారాలపై ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000/- జరిమానా విధించారు.
ముద్దాయి వివరాలు:
అమ్మొల్ల రామకృష్ణ, వయస్సు : 46 సం.లు, తండ్రి పేరు : లేట్ ఓబయ్య, చిరునామా: చింతలవారిపల్లి గ్రామం, సోమల మండలం, చిత్తూరు జిల్లా.



సదరు కేసులో ముద్దాయికి శిక్ష పడుటకు కృషి చేసి, విచారణ సమయములో ప్రత్యక చొరవ చూపి సాక్షులను కోర్ట్ నందు ప్రవేశ పెట్టిన అప్పటి దిశా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ బాబుప్రసాద్, పలమనేరు డి.ఎస్పీ డేగల ప్రభాకర్, చౌడేపల్లి ఇన్స్పెక్టర్ ఎం. రామ్ భూపాల్, సోమల ఎస్.ఐ. కె.శివశంకర, స్పెషల్ పి.పి శ్రీమతి మోహన కుమారి, కోర్టుకు సాక్షాలను సకాలంలో హాజరు పరచిన కోర్ట్ కానిస్టేబుల్ విజయ్ ప్రసాద్, రామచంద్రయ్య, మరియు కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మరియు వారి సిబ్బందిని చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీస్ ప్రత్యేకంగా అభినందించారు.




## జాతీయ నాయకుల మన్నన పొందిన నాయకుడు

**రాష్ట్ర నేతల ఏకగ్రీవ సమ్మతితో నియమితుడైన భాజపా రథసారథి వకీల్ సాబ్ రామచందర్రావు.. కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..**

ఎల్బీనగర్: విజన్ ఆంధ్ర.జూలై 05 : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రాంచందర్ రావు బాధ్యతలు శనివారం రోజున స్వీకరించనున్న సందర్భంలో గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం నిర్వహించిన ర్యాలీలో గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. భవిష్యత్తులో బలమైన తెలంగాణ కోసం బీజేపీ వకీల్ సాబ్ రామచంద్రరావు ఆధ్వర్యంలో దృఢంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు...

# పన్నుల సేకరణతో ఆదాయం

**-అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణములోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే చేసి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు శనివారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 1768 ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయన్నారు. వాటి డిమాండ్ రూ.28.13 లక్షలు కాగా ఉన్న ప్రతీ ఒక్క షాపును సర్వే చేసి, ట్రేడ్ లైసెన్సులు జారీ చేయటం జరిగిందన్నారు. అంతేకాక 2025-26 సం?ములో 2125 షాపుల అన్నింటికీ కొలతలు విధించి 150 షాపులకు రీ%-%మెజర్మెంట్స్ చేసి, ట్రేడ్ లైసెన్సులు జారీ చేస్తూ కొత్తగా 357 లైసెన్సులు జారీ చేయడం జరిగిందని వివరించారు. జనగామ పట్టణములో మొత్తం అసెస్మెంట్స్ 15,574 ఇందులో నివాస గృహాలు-12,841ఉన్నాయని, నివాసేతర గృహాలు-1088, మిక్స్డ్ గృహాలు -1645 లకు గాను రూ.567.64 లక్షల డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణములో 2730 గృహాలను రీ-అసెస్మెంట్ చేయగా, రూ.44.89 లక్షల డిమాండ్ పెంచడం జరిగినదని, క్రొత్తగా అసెస్మెంట్స్ చేయడం జరుగుచున్నదన్నారు. పట్టణములో శిథిలావస్థలో, కూలిపోయిన 65 గృహాలను గుర్తించి వాటికి రూ.28.43 లక్షలను ఆన్లైన్ నుండి తొలగించామన్నారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

# "కాణిపాకం గ్రామంలో సుపరిపాలనతో తొలి అడుగుతో ఇంటింటికి

**"ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించిన ఎమ్మెల్యే.."**

**"ప్రజా క్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం : పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.. "**

కాణిపాకం, జూలై 05 ( విజన్ ఆంధ్ర ) : పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, కాణిపాకం గ్రామంలో సుపరిపాలనతో తొలి అడుగు ఇంటింటి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ప్రజలు అపార ఆదరణ చూపుతున్నారు. శనివారం సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నాల్గొవ రోజు కాణిపాకం పంచాయతీకి విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కి ప్రజలు కర్పూర నీరాజనాలు అందిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం కాణిపాకం గ్రామంలో మండల నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో పూతలపట్టు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను పంచారు. అదే విధంగా స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని తక్షణమనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 80 శాతం ఇప్పటికే నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ వాటిని పరిష్కరిస్తూ ప్రజల క్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ నాయుడు, కాణిపాకం మాజీ



ఛైర్మన్ మణినాయుడు, ఐరాల జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ జెడ్పీటీసీ లతా బాబునాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు మేదర్లమిట్ట మోహన్ నాయుడు, హేమాద్రి నాయుడు, నరసింహులు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణహితమైన మట్టి గణపతి కర్ర పూజలో మధుయాస్కి గౌడ్..

ఎల్బీనగర్: విజన్ ఆంధ్ర..జూలై 05 : శశాంక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీ బస్టాండ్ లో 33 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయనున్న మట్టి గణనాథుడి విగ్రహ నిర్మాణానికి నిర్వహించిన కర్ర పూజ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యుడు మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు.
పర్యావరణ హితమైన మట్టి గణనాధులతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమని, అందరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



.. ఈరోజు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ రాష్ట్రస్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ జరిగిన మీటింగ్లో లో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్య బోయిన కృష్ణ యాదవ్ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మరియు కార్యవర్గ సభ్యులు వెంకటరమణ.ఏంజులా రెడ్డి శ్రవణ్ కుమార్ గౌడ్. తదితరులు పాల్గొని కేంద్ర సంఘం ప్రవేశపెట్ట తీర్మానాలు అన్నిటిని కూడా ఏకభవిస్తూ మరియు జిల్లాలో పనిచేస్తున్న జెడి క్యాడర్ డిడి క్యాడర్ ఎడి క్యాడర్ ఉన్న అధికారులకు రాబోయే రోజుల్లో కంఫర్ట్ ఐఏఎస్ నాన్ రెవెన్యూ కోటాలో వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ గారికి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గారికి కోరడం జరిగింది.. ఈరోజు ఉదయం యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నాము ఆ దేవదేవుని సన్నిధిలో వేద పండితులతో ఆశీర్వచనం తీసుకొని ప్రజలందరూ ఉద్యోగులందరూ సుఖసంతోషాలతో ఉండాలని నరసింహస్వామి వేడుకున్నాము ఈ కార్యక్రమంలో %గ్రశీ%'%౦% హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్యబోయిన కృష్ణ యాదవ్ %గ్రశీ%'%౦% సిటీ అధ్యక్షులు డాక్టర్ గండూరి వెంకటేశ్వర్లు కార్యదర్శి నిరంజన్ రెడ్డి శ్రవణ్ కుమార్ గౌడ్ మహబూబ్నగర్ %గ్రశీ% అధ్యక్షులు విజయ్ కుమార్. పూజలు పాల్గొన్నారు

# ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభ ఈనెల 9వ తేదీ విజయవంతం చేయండి

బంగారుపాళ్యం, జూలై 05 ( విజన్ ఆంధ్ర )చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, మండల కేంద్రమైన బంగారుపాళ్యంలో మామిడి మార్కెట్ యార్డ్ నందు జులై 9వ తేదీ జరగబోవు మామిడి రైతుల పక్షాన పోరాటానికి విచ్చేయుచున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని, శనివారం బంగారుపాళ్యం మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా స్వగృహానికి విచ్చేసిన మాజీ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, యువతకు నియోజకవర్గ స్థాయిలో రైతులు కదలి రావాలని పిలుపునిచ్చారు. మామిడి సీజన్ దాటిపోతున్న తరుణంలో త్వరగా జగన్మోహన్ రెడ్డి రావాలని మా కష్టాలను బాధలను చూసి కేంద్రానికి తెలిపి మమ్మల్ని ఆదుకోవాలని రైతులు పిలుపునిస్తున్నారు. పక్క రాష్ట్రంలో కర్ణాటకలో మామిడి రైతులకు ఒక కేజీ ధర 16 రూపాయలు ఇస్తుంటే, ఎప్పుడు లేని విధంగా కూటమి ప్రభుత్వం కేవలం రెండు రూపాయలతో ఇవ్వడం రైతులు ఇప్పటికే మామిడి చెట్లను పొలాల్లో తొలగించడం జరుగుతుందని, తొందరలో రైతులు మరణమే శరణ్యం అని కూటమి ప్రభుత్వానికి తెలిపిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని కూటమి ప్రభుత్వం రైతుల పట్ల శునకానందం పొందుతున్నదని రైతులు ఆవేదన చెందుతున్నారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం 22 రూపాయలకు పైబడి రేట్లు అమ్మడంతో రైతులు బాగుపడ్డారని, ప్రస్తుత ప్రభుత్వం మాటలకు పరిమితం అవుతున్నదే కానీ కలెక్టర్ చెప్పిన మాటలను కూడా ఏమాత్రం మామిడి మండీల వారు కానీ, ర్యాంపుల వారు గాని లెక్కచేయడం లేదని తెలిపారు. గతంలో రైతుల పక్షాన నిలిచిన పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీ అని, రైతుల కోసం గత




ప్రభుత్వం ఆర్బికేలు గానీ వీటన్నిటి ద్వారా రైతులకు మేలు చేసిందని తెలిపారు. రైతుల పక్షాన నిలచి పోరాటాలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కొన్ని పర్యటనలు చేసిన తర్వాతనే రైతులకు మేలు జరుగుతుందని, రైతులకు రేట్లు కూడా పెంచుతుందని తెలిపారు. కొన్ని పంటలను రైతులు గిట్టుబాటు ధర లేక పొలాల్లోనే వదిలేస్తున్నారని, రైతుల పాలిట పోరాటానికి ఈనెల 9వ తేదీ విచ్చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికి సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా వైయస్సార్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గౌహతి సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, పూతలపట్టు నియోజకవర్గం మండల కన్వీనర్లు ధనంజయ రెడ్డి, బుజిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరి రెడ్డి, రామచంద్ర రెడ్డి, కాణిపాకం దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కాణిపాకం ఎంపీటీసీ సుధీర్, ఐరాల మండల వైస్ ఎంపీపీ సురేష్ రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ నాయకులు కిషోర్ కుమార్ రెడ్డి, గజేంద్ర, ఓబుల్ రెడ్డి, రామచంద్ర, దొరబాబు, కార్యకర్తలు, యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి



కాణిపాకం, జూలై 05 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఐ ఎఫ్ ఎస్ స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ స్టేక్ హెూల్డర్స్ కన్సల్టేషన్ మీట్

పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలి. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలి.

# భూ అక్రమాలపై 9 మంది పై కేసు నమోదు ఐదుగురి అరెస్ట్, రిమాండ్ - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 05 , (విజన్ ఆంధ్ర) : అరెస్టు అయి, రిమాండ్ కు తరలించిన నిందితుల వివరాలు.. A1) పైక్ రావు ఆనంద్, S/o పైక్ రావు సాహెబ్ రావు, 32 సంవత్సరాలు, వ్యాపారంA3) సద్దాం హుస్సేన్ ఏ సద్దాం, %ూ/శీ% సమద్ చౌష్, 32 సంవత్సరాలు, డ్రైవర్

A4) షేక్ షాదుల్లా, S/o షేక్ రసూల్, 49 సంవత్సరాలు, వ్యాపారం

A5) బోడకుంట రాజు, S/o రాజేశ్వర్, 38 సంవత్సరాలు, మాసన్

A6) అజీముద్దీన్ ఏ షేక్ అజీముద్దీన్, S/o షేక్ నిజాముద్దీన్, 35 సంవత్సరాలు

పరారీలో నిందితుల వివరాలు.

A2 (సంతోష్ ఎంపీటీసీ),

A7 (మనోహర్),

A8 (షాబానా బేగం), మరియు

A9 (హీనా అంజుమ్) ఖానాపూర్ ప్రాంతంలో జరుగుతున్న భూ కబ్జా, ఫోర్జరీ మరియు బెదిరింపుల రాకెట్‌ను మావాలా పోలీసులు ఛేదించారు. భూమి పత్రాలను ఫోర్జరీ చేసి, ప్లాట్లను అక్రమంగా ఆక్రమించి, డబ్బు డిమాండ్ చేస్తూ నిజమైన ఆస్తి యజమానులను బెదిరిస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు.

2009లో జనకొండ పోసాని కొనుగోలు చేసిన ప్లాట్లను నిందితులు తప్పుడు పత్రాలతో ఆక్రమించారు. మున్సిపల్ అధికారులను మోసం చేసి ఇంటి నంబర్లను పొందారు. జూలై 17, 2023న ఫిర్యాది నుండి ?1,00,000 వసూలు చేసి, తప్పుడు ప్రభుత్వ భూమి పత్రాలను అప్పగించారు. ఈ ముఠా ఖాళీ ప్లాట్లను గుర్తించి, నకిలీ పత్రాలు సృష్టించి "సులభంగా డబ్బు సంపాదించడం" అలవాటు చేసుకున్నారని విచారణలో తేలింది.

పోలీసులు దర్యాప్తు చేసి, తప్పుడు ఇంటి నంబర్లు, ప్రభుత్వ భూమికి సంబంధించిన నకిలీ పత్రాలను ధృవీకరించారు. జూలై 4, 2025న ఐదుగురు నిందితులను (పైక్ రావు ఆనంద్, సద్దాం, షేక్ షాదుల్లా, బోడకుంట్ల రాజు, షేక్ అజీముద్దీన్) అరెస్టు చేశారు. వీరంతా నేరాన్ని అంగీకరించారు.

అరెస్టు అయిన నిందితులను 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నలుగురు నిందితులు (సంతోష్ ఎంపీటీసీ, మనోహర్, షాబానా బేగం, హీనా అంజుమ్) పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇటువంటి మోసపూరిత కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్లాట్ హౌస్ నెంబర్ కు సహకరించిన మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుదర్శన్ రెవెన్యూ ఆఫీసర్ జాదవ్ కృష్ణ లపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మావల ఎస్ హెచ్ ఓ సీఐ స్వామి, ఎస్సై ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భూ అక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్న జిల్లా పోలీసు యంత్రాంగం.**

**బాధితులు ఎలాంటి సమస్యలున్నా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించండి.**

**పత్రాల ఫోర్జరీ, దోపిడి రాకెట్ నిర్వహించే ముఠా సభ్యుల, అరెస్ట్ రిమాండ్.**

**నిందితులకు సహకరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ రెవెన్యూ ఆఫీసర్ల పై చర్యలు.**

**పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.**

**మావాలా పోలీసులు భారీ భూ కుంభకోణం గుట్టురట్టు, ఐదుగురి అరెస్టు**



# ప్రభుత్వ భూముల ఆక్రమణలపై టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

## మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్, జూలై 05 (విజన్ఆంధ్ర ప్రతినిధి): ప్రభుత్వ భూముల ఆక్రమణలపై టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు రెవెన్యూ డివిజన్ అధికారితో కలిసి నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ శాఖ మరియు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ఫుట్ పాత్, రోడ్డు ఆక్రమణలు, అక్రమ కట్టడాలు, అనాథరైజ్డ్ హెూర్డింగ్స్, రెవెన్యూ, ఇరిగేషన్ కు సంబంధించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సమస్యలు, డీటీఎఫ్ సమస్యలు, ప్రజావాణీ, నగరపాలక సంస్థ స్పెషల్ డెస్క్, పౌర సేవా కేంద్రం దరఖాస్తుల సమస్యలు, హౌజ్ నెంబర్ల సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా అధికారులతో చర్చించారు. సబంధిత సమస్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో నగరంలోని ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టిన నిర్మాణాలతో పాటు ఫుట్ పాత్, రోడ్స్ ఎంక్రోచ్ మెంట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాంటి సమస్యలు ఏమున్నా అధికారులు సమన్వయంతో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి నోటీసులు ఇచ్చి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తపల్లి, చింతకుంట, బొమ్మకల్, వల్లం పహాడ్, మల్కాపూర్ లక్ష్మీపూర్, రేకుర్తి, సీతారాంపురం, ఆరేపల్లి లాంటి విలీన గ్రామాల డివిజన్లలో ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు ప్రకారం, ఎలాంటి ఆక్రమణలు ఉన్న టీం వర్క్ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి గుర్తించాలన్నారు. సర్వే నెంబర్లు ప్రకారం ఆక్రమణకు గురైన నివాస గృహాల వివరాలను అందించాలన్నారు. వాటికి ఏమైన నగరపాలక సంస్థ సంస్థ హౌజ్ నెంబర్లు ఇచ్చి ఉంటే వాటికి నోటీసులు జారీ చేసి నియమ నిబంధనల ప్రకారం హౌజ్ నెంబర్లు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర వ్యాప్తంగా ఎక్కడైన (అనాథరైజ్డ్) అక్రమ కట్టడాలను గుర్తించినవి ఉంటే నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి%అ%తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ ఫుట్ పాత్, రోడ్డు ఎంక్రోచ్ మెంట్స్ ఉన్న వెంటనే డిఆర్ఎఫ్ సహాయంతో తొలగింపు చేయాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ ప్లెక్సీలు కనబడకూడదని ఎక్కడ ప్లెక్సీలు ఉన్నా వెంటనే తొలగించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ అనుమతులు లేకుండ ఎక్కడైన ప్రకటన బోర్డులు ఉన్నా ( అనాథరైజ్డ్ హెూర్డింగ్స్) వాటిని కూడ గుర్తించి తొలగించాలని కోరారు. నగరంలోని ప్రకటన బోర్డుల పన్నులను వెంటనే వసూలు చేయాలన్నారు. ప్రజావాణీలో, పౌర సేవా కేంద్రం ద్వారా వచ్చే ప్రజల దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత దరఖాస్తును ఫీల్డ్ లెవల్ తనిఖీ చేసి సమస్యను వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా నగరపాలక సంస్థకు సంబంధించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల్లో రెవెన్యూ, ఇరిగేషన్ పరంగా వచ్చే సమస్యలను అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేలా చూడాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సమస్యలు త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని కోరారు. అలాగే డీటీఎఫ్ సమస్యలను కూడ వేంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీలింగ్ భూముల్లో ఎల్.ఆర్.ఎస్ అనుమతు ఇవ్వకూడదని అలాంటి సైట్స్ ఏమున్నా గుర్తించి వివరాలను అందించాలని కోరారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేసిన వాటిని రూల్స్ ప్రొసిజర్ ప్రకారం తొలగించడానికి చర్యలు చేపట్టాలని,అలాంటివి భవన నిర్మాణానికి అనుమతులు వస్తే గుర్తించి తిరస్కరించాలని కోరారు. అలాంటి నిర్మాణాల్లో ఎమైనా హౌజ్ నెంబర్లు ఉన్నాయా లేవా గుర్తించి ఇష్యు చేసి ఉంటే వాటిని రెవెన్యూ విభాగం అధికారులు నెంబర్లు క్యాన్సల్ చేయాలని ఆదేశించారు. ఆక్రమణల పై ప్రత్యేక ఎన్ ఫోర్స్ మెంట్ నిర్వహించాలని,పోలీస్ వారి సహకారంతో ఆక్రమణలను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు వారిగా వివరాలను అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్, ఇంచార్జ్ డిసిపి బషిరొద్దిన్, ఏసీపీలు వేణు, శ్రీధర్, ఎమ్.ఆర్.ఓ రాజేష్, టీపిఎస్ లు తేజస్విని, సంధ్య, ఆర్వో భూమానందం, టీపిఎస్ లు, సూపరింటెండెంట్, సెక్షన్ క్లర్కులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ జిల్లా మహాసభలు...



## కల్వకుర్తిలో ఆగష్టు 1, 2 తేదీలకు ఏర్పాట్లు

కల్వకుర్తి, (విజన్ ఆంధ్ర) జులై 5 : సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో ఆగష్టు 1, 2 తేదీల్లో నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.ఎండి ఫయాజ్, వార్ల వెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్, నియోజకవర్గ కార్యదర్శి పులిజాల పరశురాములు, జిల్లా నేతలు డాక్టర్ సిహెచ్. శ్రీనివాసులు, ఏసారపు అశోక్ గౌడ్, దార దాసు మాట్లాడారు.

ఈ నెల 1న కల్వకుర్తిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్ నరసింహ హాజరుకానున్నారు.

ఆగస్టు 2న కల్వకుర్తి శుభం ఫంక్షన్ హాల్‌లో ప్రతినిధుల సదస్సు జరుగుతుందన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జరిగే ఈ మహాసభలు చారిత్రక ఘట్టంగా నిలిచేలా అన్ని వర్గాలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ రాష్ట్రస్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ రాష్ట్రస్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ జరిగిన మీటింగ్లో లో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మన్య బోయిన కృష్ణ యాదవ్ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మరియు కార్యవర్గ సభ్యులు వెంకటరమణ.ఏంజులా రెడ్డి శ్రవణ్ కుమార్ గౌడ్. తదితరులు పాల్గొని కేంద్ర సంఘం ప్రవేశపెట్ట తీర్మానాలు అన్నిటిని కూడా ఏకభవిస్తూ మరియు జిల్లాలో పనిచేస్తున్న జెడి క్యాడర్ డిడి క్యాడర్ ఎడి క్యాడర్ ఉన్న అధికారులకు రాబోయే రోజుల్లో కంఫర్ట్ ఐఏఎస్ నాన్ రెవెన్యూ కోటాలో వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ గారికి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గారికి కోరడం జరిగింది.

## చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్‌ను ప్రారంభం..

### బిఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్....




కుత్బుల్లాపూర్, జులై 5 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం ఆయన 126 - జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగా సాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్, ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి, కార్పొరేటర్ జగన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్, వివిధ ట్రస్మా కే. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి, శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి, సుబ్రహ్మణ్యం, షోయబ్, అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని మాకు ఇప్పించండి

### -తహసీల్దార్, ఎస్సైలకు గిద్దబండ వాసుల ఫిర్యాదు



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని గిద్దబండ తండాకు చెందిన బానోతు ప్రతాప్ సింగ్,బిక్షపతి నాయక్, భానోతు గంగా తదితరులు తహసీల్దార్ ఫణి కిషోర్ ను కలిసి తమ భూమిని దాయాదుల నుండి విడిపించి తమకు ఇప్పించాలని కోరుతూ శనివారం ఫిర్యాదు చేశారు. తమకు తాతల నుండి వారసత్వంగా సంక్రమించిన 3.00 ఎకరాల భూమిలో శీతల భవాని,దుర్గాదేవి, ఎల్లమ్మ పండుగలను జరుపుకుంటూ ఉమ్మడి ఆస్తిగా కాపాడుకుంటూ ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన మా దాయదులు కొందరు అక్రమంగా, తప్పుడు సంతకాల కాగితాలతో పట్టా చేసుకొని అందులో ఇల్లు నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. అంతకు ముందుగా వారు స్థానిక ఎస్సై దూధిమెట్ల నరేష్ ను కూడా కలిసి భూ అక్రమన దారులపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు.

## నేటి టీడబ్ల్యూజేఎఫ్ సమావేశాన్ని విజయవంతం చేయండి..!

### ఖాజా హామీదుద్దీన్



మిర్యాలగూడ జులై 5 విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ పట్టణంలోని ఐఎంఏ భవనంలో ఆదివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హామీదొద్దీన్ కోరారు. శనివారం ఐఎంఏ భవనంలో సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణ పై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గుండెపురి వెంకన్న, సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు గుండా మహేష్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజు, సీనియర్ పాత్రికేయులు, నాజీముద్దీన్, కందుల రాంప్రసాద్,నాగేందర్, నక్క శ్రీనివాస్, శ్యామ్, కొండలు, శివ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూర్, పెంచికల్ పేట్ పోలీసు స్టేషన్లకు నూతన ఎస్ఐ ల నియామకం - ఎస్పీని కలిసిన ఎస్ఐలు.

సిర్పూర్ నియోజకవర్గ ప్రతినిధి జూలై 05 ,( విజన్ ఆంధ్ర) కుమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లో బెజ్జూర్ ఎస్ఐ గా ఎండి. సర్తజ్ పాషా, పెంచికల్ పేట్ ఎస్ఐ గా. అనిల్ కుమార్... నియామకం కాగా ఇరువురు కలసి జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ కాంతిలాల్ ఎాటిల్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఇరువురికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.



## విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ జూలై 05 విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ మండల పరిధిలోని యాద్గర్పల్లి విలేజ్ లో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చు 33కేవీ లైన్ ఎరెక్షన్ మరియు కొత్త గా ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ ఎరెక్షన్ పనులు చేయుచున్నందున , టోటల్ ఇండస్ట్రియల్- 2' ఫీడర్ మరియు ఇండస్ట్రియల్ 3 ఫీడర్ పరిధిలో ఉన్న , సూర్య, వసుంధర, మహాలక్ష్మి, ఆర్ ఎస్ వి కామోడిటీస్ మిల్లులకు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 04.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడును కావున దయచేసి గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నాము.అమర్ సింగ్, ఏఈ మిర్యాలగూడ రూరల్ పేర్కొన్నారు.

# సేవా పథంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ప్రారంభం

కల్వకుర్తి, (విజన్ ఆంధ్ర) జులై 5 కల్వకుర్తిలోని %జఖ=% ఫంక్షన్ హాల్లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా కల్వకుర్తి కోర్టు సీనియర్ జడ్జి శ్రీమతి శ్రీదేవి, ప్రముఖ వైద్యులు డా.దామోదర్ రెడ్డి హాజరయ్యారు. డా.దామోదర్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ%–% "సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గంలోని పేదలకు చూపు వెలుగు అందించాలనే అభిప్రాయంతో చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం. గత కొంతకాలంగా ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను నేను గమనిస్తున్నాను. సమాజం పట్ల నిబద్ధత ఉన్న వ్యక్తిగా ఆయన అందరికీ ఆదర్శంగా నిలుస్తారు" అని ప్రశంసించారు.

కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి సాయం చేయాలనే లక్ష్యంతో ఈ శిబిరం ప్రారంభించామన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జడ్జి శ్రీదేవికి, డా.దామోదర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డా.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ%–% "పేదల కోసం ఉచితంగా శస్త్రచికిత్సలు, అద్దాల పంపిణీ వంటి సేవలు చేయడం గొప్ప విషయం. కల్వకుర్తిలో ఇలాంటి కార్యక్రమం చేపట్టిన సుంకిరెడ్డిని అభినందిస్తున్నాను" అని తెలిపారు.

శిబిరం ప్రారంభ రోజునే 800 మందికిపైగా హాజరవగా, 600 మందికిపైగా కంటి పరీక్షలు పూర్తయ్యాయి. వీరిలో 35 మందిని శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేయగా, 300 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీసి బాలరాజు, యువజన నాయకులు పర్వపాకుల రమేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ప్రారంభించిన పుల్లెల గోపీచంద్

హైదరాబాద్, జూలై 5 (విజన్ ఆంధ్ర) : యువతలో క్రీడాస్ఫూర్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ది గాడియం స్కూల్ 'జిమ్‌క్విన్' రెండో ఎడిషన్‌ను శనివారం ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు స్కూల్ డైరెక్టర్ కె.కీర్తి రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్‌లో దేశంలోని 15 రాష్ట్రాల నుంచి 850 మంది యువ జిమ్నాస్ట్‌లు పాల్గొంటారని తెలిపారు. గాడియం స్కూల్ నుంచి 107 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. భారత సైన్యానికి చెందిన కల్నల్ కమలేష్ మిశ్రా, పోలీసు సూపరింటెండెంట్(ఇంటెలిజెన్స్) శిరీష రాఘవేంద్ర హాజరై జిమ్నాస్ట్‌లను అభినందించారు.

# చదువుకు చేయూత

**హెూంగార్డు కుమార్తెకు 20 వేల ఆర్థిక సహాయం.**

**ఐఐటీలో సీటు సాధించిన హెూంగార్డు పునరాం కుమార్తె వైష్ణవి.**

**చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులు, జిల్లా పోలీసు కీర్తిస్థాయిని పెంపొందించాలి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 05 , (విజన్ ఆంధ్ర) ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించి జిల్లా మరియు తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఇటీవలే ఐఐటీ అడ్వాన్స్ నందు దేశంలోనే 1581 ర్యాంకును సాధించి ఐఐటి ముంబై నందు జియో ఫిజిక్స్ కోర్సులో సీటును సంపాదించిన ఆదిలాబాద్ జిల్లా హెూంగార్డు పునరామ్ కుమార్తె వైష్ణవి ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అందులో భాగంగానే శనివారం జిల్లా పోలీసు కార్యాలయానికి హెూంగార్డును ఆయన కుమార్తెను ప్రత్యేకంగా ఆహ్వానించి చదువు కు వెళ్తున్న సమయంలో 20,000 ఆర్థిక సహాయాన్ని ప్రత్యేకంగా ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది. ఐఐటీ నందు విద్యనభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి జిల్లాకు గర్వకారణంగా ఎదగాలని సూచించారు. అందజేసిన ఆర్థిక సహాయాన్ని చదువు అభివృద్ధి చెందేలా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి సూపరిండెంట్ సులోచన, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచల వెంకటేశ్వర్లు, వామన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక వ్యవసాయ విజ్ఞానాన్ని ప్రతి రైతుకు అందించేందుకు కృషి

## బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 05 , (విజన్ ఆంధ్ర) బోథ్ నియోజకవర్గంలోని రైతులందరికీ వ్యవసాయం, ఉద్యానవన పంటల, మత్స్య, పట్టుపురుగుల, సూక్ష్మ నీటి పారుదల, భూసార పరీక్షలు, యంత్రా లక్ష్మి లాంటి ప్రభుత్వ కార్యక్రమాలను చిట్ట చివరి రైతు వరకు తీసుకెళ్తామని శాస్త్ర సాంకేతిక రంగాలతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ), బోథ్ బ్లాక్ ఫార్మర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ అన్నారులి

ఈ కమిటీలో బోథ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి

1) బండారి సుశీల/అశోక్–పిప్పల్దరి
2) సుద్దుల లక్ష్మి/స్వామి–కుచులాపూర్
3) కొట్టాల సంగీత/గంగారెడ్డి– పోచ్చేర
4) గడ్డల నారాయణ–కన్గుట్ట
5) కస్తూరి శ్రీకాంత్–భోథ్
6) మడావి గంగారం–రేండ్లపల్లి
7) షేక్ అబూద్–(డేరా–డేమ్మి)
8) మహమ్మద్ రహీముద్దీన్–భోథ్



సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ మండలాల నుంచి మొత్తం 25 మందితో కూడిన కమిటీ రెండు సంవత్సరాల కాలపరిమితితో వీరందరూ పనిచేస్తారని , నూతన ఆత్మ కమిటీ నియామకానికి కృషిచేసిన బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ కి, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావుకి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు కి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిర్యాలగూడ జులై 05 విజన్ ఆంధ్ర : మిర్యాలగూడ రూలర్ ఎలాంటి అనుమతులు లేకుండా మూసి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ మిర్యాలగూడ రూరల్ పోలీసులు పడుకున్నాను. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై మాట్లాడుతూ యాద్గార్పల్లి గ్రామ శివారులో తమ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో తక్కెలపాడు నుంచి మిర్యాలగూడ అక్రమంగా తరలిస్తున్న ఏపీ 24 ఏపీ 7142 గల ఇసుక ట్రాక్టర్ పోలీసులను చూసి ట్రాక్టర్ వదిలి పారిపోయాడు. అట్టి ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా డ్రైవర్ ధీరావత్ కృష్ణ యజమాని ధీరావత్ లక్ష్మీపతి కాల్వపల్లి తండాకు చెందినవారుగా గుర్తించడం జరిగింది. వారు ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని ట్రాక్టర్ సీజ్ చేసి మైనింగ్ పంపడం జరుగుతుందని తెలిపారు.



# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్,జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్

కడప, జూలై 5 (విజన్ ఆంధ్ర) జిల్లాలో ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు.

మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



# యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి



రేగొండ,జూలై 05 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 వేడుకల్లో భాగంగా శనివారం రేగొండ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన “ఏ పేడ్ మాకే నామ్ పే”వనమహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం జరుపుకుంటారని సహకార స్ఫూర్తిని సహకార ఉద్యమం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సహకార సంస్థలపై అవగాహన పెంచడం వాటి విజయాలు, అంతర్జాతీయ సంఘీభావం,ఆర్థిక సామర్థ్యం,సమానత్వం,ప్రపంచ శాంతి యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడం దీని లక్ష్యం అన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రకటన ప్రకారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 కింద ఈ వేడుకలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సామాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. 2012లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర మొత్తం ఈ వేడుకలు నిర్వహించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సహకార శాఖ అధికారులు,నాబార్డ్,రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధులు పాల సమాజం అంతర్జాతీయ సహకార వేడుకల్లో పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా సహకార బ్యాంకులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రుణ కల్పన,ఎరువుల సరఫరా, మార్కెటింగ్ వంటి సేవలు రైతులకు అందజేస్తున్నాయని డైరీ హౌసింగ్ వినియోగదారుల వంటి అనేక రంగాల్లో ఈ సహకార సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని అన్నారు. తెలంగాణలో మహిళా సహకార సంఘాలు స్వయం సహాయక సమూహాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని రైతుబంధు భీమ వంటి పథకాలు సహకార సంస్థల సహకారంతో సమార్ధవంతంగా అమలవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మాలోతు వాల్య నాయక్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య పిఎసిఎస్ చైర్మన్ విజ్జిన్ రావు, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇప్ప కాయల నరసయ్య బండారి దేవేందర్ షబ్బీర్ పెండెల ఉపేందర్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా సిపిఐ పార్టీ ద్వితీయ మహాసభ



(రేగొండ, గోరి కొత్తపల్లి) జూలై 5 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలంలో సిపిఐ పార్టీ ద్వితీయ మహాసభ నేడు నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొని సిపిఐ సీనియర్ నాయకులు మార్క రామన్న సిపిఐ పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు మరియు ముఖ్యఅతిథిగా రైతు సంఘం సంఘం గౌరవ జిల్లా అధ్యక్షులు మామిడాల సమ్మిరెడ్డి సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి పైల్ల శాంతికుమార్ పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని దున్నేవాడికి భూమి కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దేనని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో అమాయకుల్ని దేశ పౌరుల్ని ఆదివాసుల్ని మావోయిస్టు పార్టీ నాయకుల్ని హతమారుస్తుందని ఇది కేవలం అటవీ సంపదను కార్పోరేట్ శక్తులైన ఆదాని అంబానీలకు అప్పచెప్పడం కోసం మాత్రమే చేస్తున్న చర్య అని పేర్కొన్నారు ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న మారణకాండాన్ని పాపివేయాలని మావోయిస్టులతో చర్చలు జరపాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి కొత్తపల్లి గోరి మండల కార్యదర్శి బొమ్మరాజు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు గుంటి చంద్రమౌళి సిపిఐ రేగొండ మండల కార్యదర్శి పెంట రవి పరమాండ్ల బోట్ల చంద్రమౌళి యాద బుచ్చయ్య గుండు సమ్మయ్య సదానందం జాలిగపు రాజలింగు తదితరులు పాల్గొన్నారు

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

నిజామాబాద్, జూలై 05 :( విజన్ ఆంధ్ర) ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు.

ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు.

అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులను త్వరగా విడుదల చేయండి :

**రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీను కలిసి వినతి పత్రం అందజేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే :**



ఉట్నూర్ , జూలై 05, (విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పీవీటీజీలు కోలాం, తోటిలు, చెంచులు, కొండరెడ్లు ఐటిడిఎ సిసిడీపీ ద్వారా నిర్మించుకున్న ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన పెండింగ్లో ఉన్న 16,43,87000 రూపాయల బిల్లులను త్వరగా విడుదల చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియను వారి కార్యాలయాలలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పివిటిజిలు అప్పులు చేసి ఇండ్లను నిర్మించారని, త్వరగా నిధులను విడుదల చేయాలని కోరారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియ స్పందిస్తూ... నెల రోజుల్లోగా నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు తదితరులు ఉన్నారు.

# బస్సు ఢీకొని యువకుడు మృతి

పేట్ బషీరాబాద్, జూలై 5 (విజన్ ఆంధ్ర)బీ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం దుండిగల్ లో నివాసముండే జమలాపూర్ మనోహర్ వయస్సు (22) , సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో ట్రైనింగ్ చేస్తున్నాడు. కాగా ఇతను శనివారం తన ద్విచక్ర వాహనంపై దుండిగల్ నుండి ట్రైనింగ్ నిమిత్తం యశోద హాస్పిటల్ కు బయలుదేరాడు. ఈ క్రమంలో దూలపల్లి రోడ్డు నుండి కొంపల్లి వైపు వెళ్తుండగా, అశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ ఎదురుగా కొంపల్లి నుండి దూలపల్లి వైపు వెళ్తున్న బస్సు కుడి వైపు టర్న్ చేసుకునే క్రమంలో తను వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.



దీంతో జమలాపూర్ మనోహర్ తలకు బలమైన రక్త గాయాలయి అక్కడకక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి తల్లి ఫేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## తెళ్ల కుటుంబాన్న పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కారేపల్లి,జులై 04(విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి జర్నలిస్ట్ తేళ్ల శ్రీనివాస్,హెూంగార్డు నాగేశ్వరావు(టి.వి) లను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పరామర్శించారు.ఇటీవల వారి తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు మరణించడంతో,కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శనివారం పరామర్శించారు.అంతకుముందు మండల సినియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్,నాయకులు భూక్యా రాంకిషోర్,చెరుకూరి వెంకటయ్య,సాయాన్ని తిరుపతయ్య, జర్పుల ప్రసాద్,బాణోత్ కోటి, గుగులోత్ హారు తదితరులు పాల్గొన్నారు.

## డొంకేశ్వర్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు 27 మందికి బాసర ఐఐటీ లో సీట్లు

నిజామాబాద్ జులై05:( విజన్ ఆంధ్ర) : డొంకేశ్వర్ మండల కేంద్రంలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన 27 మంది విద్యార్థినీ విద్యార్థులకు బాసరలో గల ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారు.శుక్రవారం విడుదలైనటువంటి ఆర్ జి యు కె టి బాసర ఫలితాలలో 19 మంది అమ్మాయిలు,8 గురు అబ్బాయిలకు సీట్లు వచ్చాయి.ముని పెన్నడూ లేని విధంగా డొంకేశ్వర్ చరిత్రలో బాసర ట్రిబుల్ ఐటీ లో సీట్లు రావడం ఇదే ప్రథమం కావడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల ప్రజలను ఉద్దేశించి అత్యున్నత ప్రమాణాలతో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నది అని అన్నారు. కావున అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకుని తమ పిల్లల్ని ఉన్నత స్థాయిలో చూడాలని నేడు ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ తో పాటుగా బీటెక్లో ఉచిత విద్య అందుతుందని అంతేకాకుండా ట్రిబుల్ ఐటీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి కేటగిరీలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారికి ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఇప్పటికైనా తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలను కాకుండా గవర్నమెంట్ స్కూల్లలో మంచి విద్యాబోధన అందుతుందని గుర్తించాలని అన్నారు.ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని ఇంకో అడుగు ముందుకు వేసి నేటి పోటీ ప్రపంచానికి తగినట్లుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించి విద్యార్థులకు ఇంకా ఎన్నో విజయాల సాధనలో విద్యార్థులకు



తోడుగా ఉండి వారి తల్లిదండ్రుల యొక్క కలలు నెరవేర్చడంలో భాగస్వామ్యం అవుతామని "ప్రైవేట్ పాఠశాలలు వద్దు – ప్రభుత్వ పాఠశాలలు ముద్దు" అని ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ కుమార్ అన్నారు. పిల్లలు ఇంతటి నైపుణ్యాన్ని కనబరచడానికి తోడ్పడినటువంటి మా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. విల్లలను,ఉపాధ్యాయులను గ్రామ అభివృద్ధి కమిటీ, ప్రజలు,తల్లిదండ్రులు అభినందించారు.

## నందిపేట్ యువకుల గంగోత్రి వరకు ద్విచక్రయాత్ర

నిజామాబాద్ జులై 5(విజన్ ఆంధ్ర ) (నందిపేట్) నందిపేట్ గ్రామానికి చెందిన యువకులు ఎ.దేవీదాస్,చింత నవనీత్‌లు ద్విచక్రవాహనంపై విస్తృత తీర్థయాత్రకు పయనమయ్యారు.గత సోమవారం నందిపేట్ నుంచి బస్వోడా వరకు 630 కిలోమీటర్లు,రెండో రోజు బృందావన్ వరకు 625 కిలోమీటర్లు దూరం ప్రయాణించారు. మూడో రోజు బృందావన్‌లో శ్రీకృష్ణుకు సంబంధించిన 6 ప్రధాన ఆలయాలు,4 ధామ్‌లను దర్శించి, సాయంత్రం మోరాదాబాద్ చేరుకుని విశ్రాంతి తీసుకున్నారు.నాల్గో రోజు హరిద్వార్‌లో గంగా హారతి, రిషికేశ్‌లో త్రివేణీ సంగమాన్ని దర్శించి రాత్రికి నౌగాన్ చేరారు. ఐదవ రోజు వరకు 340 కిలోమీటర్లు ప్రయాణించి గంగోత్రి చేరుకుని గది ఏర్పాటు చేసుకున్నారు.ఈ పుణ్యయాత్రలో ప్రతి రోజు ఒక్కసారి భోజనం,ఒక్కసారే టీఫిన్ తో సరిపెట్టుకుంటూ, ప్రతి రోజు కొత్త అనుభూతులను ఆస్వాదిస్తూ ఆత్మానందంగా ముందుకు సాగుతున్నారు. వీరిని నిజామాబాద్ జిల్లా స్టాపర్ చిలుక విజయకుమార్ ఫోన్ లో సంప్రదించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.



## ప్రభుత్వ నకిలీ పత్రాలు, ప్రభుత్వ నకిలీ స్టాంపులు తయారు చేస్తున్న కుంభకోణం గుట్టురట్టు




*ప్రభుత్వ స్టాంపులు, నకిలీ పత్రాలు తయారు చేసే ప్రజలను మోసగిస్తున్న నిందితులు.*

*అధికారుల సంతకాల సైతం స్టాంపులతో నకిలీవి తయారీ.*

*ఇప్పటివరకు ఎన్నో డాక్యుమెంట్లు సృష్టి.*

*డాక్యుమెంట్ రైటర్ ముసుగులో నకిలీ పత్రాల స్టాంపుల కుంభకోణం*

*ఇద్దరు తండ్రి కొడుకుల పై కేసు నమోదు,ఒకరి అరెస్ట్ విచారణ.*

*పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ,రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ కౌన్సిల్ లకు సంబంధించిన నకిలీ పత్రాలు, స్టాంపులు స్వాధీనం*

*ఒక కంప్యూటర్, స్కానర్, హార్డ్ డిస్క్ లు కుంభకోణానికి వినియోగించిన పరికరాలు స్వాధీనం*

*స్టాంపు పరికరాలు, ఖాళీ స్టాంపులు, స్టాంపుకు వినియోగించే పేపర్లు, ఖాళీ డాక్యుమెంట్లు స్వాధీనం.*

*పలు జిల్లాలకు సంబంధించిన వివిధ శాఖల నకిలీ పత్రాలను సృష్టించిన నిందితులు*

*పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.*

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 05, (విజన్ ఆంధ్ర) : నిందితుల వివరాలు.

### ప్రభుత్వ పలు శాఖల నకిలీ పత్రాలు, స్టాంపులు, అధికారుల సంతకాల స్టాంపులు స్వాధీనం.

A1) లద్వే రాహుల్ కుమార్ (34) S/o లద్వే బద్రీనాథ్, శాంతినగర్ ఆదిలాబాద్. (పరారీ) A2) లద్వే బద్రీనాథ్ %o/శీ% గజానంద్ శాంతినగర్ ఆదిలాబాద్. (అరెస్టు)

వివరాలలోకి వెళితే... ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ పలు శాఖలకు సంబంధించిన నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులు తయారు చేసే తండ్రీకొడుకుల పై జిల్లా పోలీస్ యంత్రాంగం పక్క సమాచారంతో దాడి చేసి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు. %ూ%1 లద్వే రాహుల్ కుమార్ గత కొన్ని నెలలుగా ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ శాఖలకు సంబంధించినటువంటి పత్రాలను స్టాంపులను నకిలీవి సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న సందర్భంలో పక్కా సమాచారంతో గత రాత్రి ఇంటి పై దాడి చేసి పలు పత్రాలను, స్టాంపులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

రెవెన్యూ కు సంబంధించినటువంటి సర్వే నెంబర్ 170 లోని ప్లాటు పత్రాలను మండల రెవెన్యూ అధికారి కేటాయించినట్లుగా పత్రాలను సృష్టించడం.

మున్సిపాలిటీ కి సంబంధించినటువంటి ట్రేడ్ లైసెన్స్ పత్రాలను సృష్టించడం.

పోలీస్ డిపార్ట్మెంట్ కు సంబంధించినటువంటి ఆర్టీవో వాహన రిలీజ్ పత్రాన్ని సృష్టించడం

ఆధార్ కార్డులను నకిలీ వి సృష్టించడం.

గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బిల్డింగ్ పర్మిషన్లను సృష్టించడం.

మున్సిపల్ కౌన్సిల్ ద్వారా 1991 వ సంవత్సరం లో ఇతరులకు కేటాయించి నట్టు గా ఉండే నకిలీ ప్రొసీడింగ్ పత్రాలను సృష్టించడం.

వివిధ హాస్పిటల్ కి సంబంధించినటువంటి నకిలీ డాక్యుమెంట్లను స్టాంపులను తయారుచేసి ప్రభుత్వం ద్వారా లబ్ధిని పొందడం.

నకిలీ బర్త్ సర్టిఫికెట్లు, డెత్ సర్టిఫికెట్లను సృష్టించడం.

ఆర్టీవో ద్వారా వెహికల్ రిలీజ్ సర్టిఫికెట్లను సృష్టించడం.

నకిలీ వివాహ సర్టిఫికెట్లను సృష్టించడం.

మహాలక్ష్మి మాన్ పవర్ అండ్ ప్లేస్మెంట్స్ సర్వీసెస్ ద్వారా నకిలీ ఉద్యోగ నియామక పత్రాలు.

జరిగిందని తెలిపారు. వీరి వద్ద నుండి నకిలీ స్టాంపులు, స్టాంపులకు తయారుచేసే రసాయనాలు, ఎక్స్రే పేపర్లు, స్టాంపుల పరికరాలు, కంప్యూటర్, హార్డ్ డిస్క్ లు, వివిధ జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించినటువంటి తయారు చేసిన నకిలీ స్టాంపులు, అధికారుల%ఎ% సంతకాలతో కూడిన నకిలీ స్టాంపులు, నకిలీ పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

ప్రభుత్వ పత్రాలను సృష్టించి నిజమైన భూ యజమానులకు మరియు నకిలీ యజమానులకు మధ్య గొడవలు వచ్చే విధంగా పత్రాలను సృష్టించడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్రాలు ద్వారా ప్రభుత్వ స్కీములలో లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి అదే విధంగా ప్రభుత్వ స్థలాలను నకిలీ పత్రాలను సృష్టించి కబ్జా చేసిన వారి వివరాలను పట్టుకోవడానికి ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డాక్యుమెంట్ రైటర్ ముసుగులో ఫేక్ పత్రాలను తీసుకున్న వీరిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. దర్యాప్తులో పూర్తి వివరాలను విశ్లేషించి కుంభకోణంలో ఇతర వ్యక్తుల పాత్ర పై విశ్లేషణ జరుగుతుందని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి ఫేక్ పత్రాలను ద్వారా లబ్ధి పొందిన వారిపై తగు చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కుంభకోణం బట్టబయలు లో కీలక పాత్ర పోషించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మరియు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మతులు, కనీస వసతుల కల్పనకు 3 కోట్ల 23 లక్షలు మంజూరు

## జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్



నిజామాబాద్ జులై05:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులు, మంచినీటి వసతి, కరెంటు రిపేర్లు, ఇతర కనీస వసతుల నిమిత్తం 3 కోట్ల 23 లక్షల ఒక వెయ్యి రూపాయలను రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య మంజూరు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు

నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు 30 లక్షలు, నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలకు 56 లక్షలు,డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 14 లక్షలు, మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 26 లక్షల 35వేలు, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 20 లక్షల 50 వేలు, బోధన్ మధుమలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షల 70 వేలు, ఆర్మూర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 16 లక్షలు, ఆర్మూర్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 24 లక్షలు, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 18 లక్షలు, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 9 లక్షలు, బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 33 లక్షల 5 వేలు, ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 25 లక్షలు, కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 30 లక్షల 50 వేలు మంజూరు అయినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.ఇంటర్ విద్య బలోపేతం కోసం కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మంచినీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, కళాశాలలకు సున్నం వేయడం, ఇతర చిన్న చిన్న మరమ్మతులు, ఫర్నిచర్, విద్యార్థులకు బెంచీలు, బ్లాక్ బోర్డుల నిర్మాణానికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



యాదాద్రి జులై 05 వలిగొండ (విజన్ ఆంధ్ర) భువనగిరి పట్టణానికి చెందిన పొత్నూనూరు శ్రీనివాస్ చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు రూ 20వేల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ కోశాధికారి తంగళ్ళపల్లి గిరిధరాచారి గౌరవ సలహాదారులు సాలేట గోవర్ధన చారి వెల్దుర్తి రఘునాథ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకారం రాకేష్ సహాయ కార్యదర్శి వల్లభోజు సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ విద్యార్థులకు బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు






నిజామాబాద్ జులై05:( విజన్ ఆంధ్ర ) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించారు.శుక్రవారం విడుదలైనటువంటి ఆర్ జి యు కె టి బాసర ఫలితాలలో

నిత్యశ్రీ,నందిని,హర్షిత,అక్షయ,బిందు వర్షిని, స్నేహ, ప్రసన్న కుమార్ లు సీటు సాధించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.మునుపెన్నడూ లేని విధంగా సిరికొండ చరిత్రలో ఏడుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీటు సాధించడం ఇదే ప్రథమం కావడంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో అన్ని గ్రామాల ప్రజలను ఉద్దేశించి అత్యున్నత ప్రమాణాలతో మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ను నెలకొల్పడం జరిగింది.కావున అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకుని తమ పిల్లల్ని ఉన్నత స్థాయిలో చూడాలని నేడు ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ తో పాటుగా బీటెక్ లో ఉచిత విద్య అందుతుందని అలాగే ట్రిపుల్ ఐటీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి కేటగిరీలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువ లభిస్తాయని.

ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన వారికి ఎక్కువగా ఉద్యోగ అవకాశాలుంటాయని తల్లిదండ్రులు ఇప్పటికైనా ప్రైవేటు పాఠశాలల అపోహ వదిలివేసి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని ,ఇంకో అడుగు ముందుకు వేసి నేటి పోటీ ప్రపంచానికి తగినట్టుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించి విద్యార్థులకు ఇంకా ఎన్నో విజయాల సాధనలో విద్యార్థులకు తోడుగా ఉండి వారి తల్లిదండ్రుల యొక్క కలలు నెరవేర్చడంలో భాగస్వాముల మవుతామని ప్రైవేట్ పాఠశాలలు వద్దు–ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పీహెచ్‌సీపై అదనపు డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ



ఇచ్చోడ జులై 05 (విజన్ ఆంధ్ర) : అదిలాబాద్ జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మనోహర్ ఇచ్చోడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను సమీక్షించిన ఆయన, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, పర్యావరణ శుభ్రత తదితర అంశాలను వివరంగా పరిశీలించారు. వైద్య సేవలపై ప్రజల అభిప్రాయాలను కూడా స్వయంగా తెలుసుకున్నారు. కొంత మంది రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కోరారు. అనంతరం సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, అవసరమైన చోట్లలో తక్షణ మార్పులు తీసుకురావాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

# జులై 9న దేశవ్యాప్త గ్రామీణ బంద్

**సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి**

**ఎస్ కె ఎం. రాష్ట్ర కన్వీనర్ వి. ప్రభాకర్**

**నాయకులు పెద్ది వెంకట్ రాములు కార్మిక కర్షక లోకానికి పిలుపు**

నిజామాబాద్ జులై05:( విజన్ ఆంధ్ర) : జూలై 9న దేశవ్యాప్త గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా శాఖ సమావేశం.5 జూలై రోజున నీలం రామచంద్రయ్య భవన్ లో కామ్రేడ్ సాయి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ కె ఎం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వి. ప్రభాకర్, నాయకులు పెద్ది వెంకట్ రాములు మాట్లాడుతూ 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ సర్కార్ తమ ఎన్నికల వాగ్దానంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా నడిచే విధంగా తమ విధానాలు రూపొందిస్తామని రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని, వ్యవసాయ కూలీలను కాపాడతానని మరోవైపు కార్మిక వర్గానికి అనేక వరాలను కురిపించే అధికారం రావడం జరిగిందని అధికారులకు వచ్చిన బిజెపి ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు.వ్యవసాయ రంగాన్ని ఆదానీ అంబానీలకు కట్టబెట్టే విధంగా మూడు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతు పోరాటాలకు తల వగ్గి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ఎమ్మెస్ పి గ్యారంటీ చట్టాన్ని, రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను తుంగలో తొక్కారని గుర్తు చేశారు. అంతేకాకుండా తెల్ల దొరల కాలంలోనేపోరాటాలు చేసిన సాధించుకున్న కార్మిక హక్కులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి చట్టాలను రద్దు చేసిందని ఎనిమిది గంటల పనిస్థానంలో 12 గంటల ను తిరిగి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాన్ని వ్యతిరేకించడానికి అనేకసార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు, రైతు పోరాటాలు జరిగినాయి అని గుర్తు చేశారు.

వ్యవసాయంలో యంత్ర పరికరాలప్రవేశంతో పని దినాలు తగ్గడంతో పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం తో పనులు కల్పిస్తున్నారు. కానీ మోడీ సర్కార్ ఉపాధి చట్టన్నీనీరు గార్చేప్రయత్నం చేస్తుందని, దీనికి బడ్జెట్ పెంచాలని, దినసరి వేతనం 600 రూపాయలు, సంవత్సరంలో 200 దినాలు పని కల్పించాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని, రైతాంగ ఆత్మహత్యల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్తో జరిగే జులై 9న గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,బి దేవారం, సాయి రెడ్డి, బొంబాయి గంగారాం, గంగాధర్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి: కలెక్టర్

కందనూలు,( తెలకపల్లి ) జూలై 4 (విజన్ ఆంధ్ర) విద్యార్థుల 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలను శుక్రవారం కలెక్టర్ తనిఖీ చేశారు పాఠశాల తరగతుల బోధనను పరిశీలించారు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ఏర్పాటు చేసిన టెలిఫోన్ సౌకర్యాన్ని పరిశీలించారు విద్యార్థుల వాష్ రూమ్ ల వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు, గురుకులాల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు పాఠశాల ఆవరణలో కలెక్టర్,ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, మొక్కలు నాటారు ప్రిన్సిపల్ లు ఏఆర్ లక్ష్మి, ప్రశాంతి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




# గంజాయి విక్రయాలకు వలస "కార్మికులే" టార్గెట్

- నందిగామ పారిశ్రామిక వాడాలో ఎక్సైజ్ పోలీసుల దాడులు.
- పోలీసుల అదుపులో గంజాయి విక్రయ నిర్వాహకుడు.
- ఎక్సైజ్ పోలీసుల చేతికి చిక్కిన గంజాయి చాక్లెట్లు.
- గంజాయి విలువ 3.5 లక్షలు.
- మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి వెల్లడి.

నందిగామ:జులై 05(విజన్ ఆంధ్ర): వలస కార్మికులే టార్గెట్ గా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని గంజాయి కి బానిసలను చేస్తు పరిశ్రమలలో కార్మికులుగా పనిచేయడానికి వచ్చిన వ్యక్తులకు ఇబ్బడి ముబ్బడిగా గంజాయి అమ్ముతున్న అక్రమ వ్యాపారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి లక్షలాది రూపాయల విలువైన గంజాయిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి ఉజ్వల రెడ్డి వివరించారు. షాద్ నగర్ ఎక్సైజ్ పోలీసు శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులుగా నివసిస్తున్న వారికి గంజాయి వికరించేందుకు నందిగామ సమీపంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద ఒక చిన్న హెూటల్ మరియు కిరాణం వ్యాపారం నిర్వహిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన పింటూ సింగ్ అనే వ్యక్తి ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల నుండి గంజాయిని తీసుకువచ్చి గుట్టు చప్పుడు కాకుండా పలు కంపెనీలలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు వాటిని అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. వారం రోజులు పాటు నిఘా ఉంచి శనివారం సదరు వ్యక్తిని పట్టుకొని నిందితుని వద్ద 2.250 కిలో గ్రాముల ఎండు గంజాయి, 9.13 కిలోగ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి మరియు గంజాయి చాక్లెట్ల విలువ సుమారు 3.5 లక్షల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. అరెస్టు చేసిన నిందితుని పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, విచారణ అనంతరం కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఎక్సైజ్ దాడుల్లో నందిగామ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సునీత, షాద్ నగర్ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, ఎక్సైజ్ పోలీసులు రవి, సుధీర్, వినోద్, రాజయ్య, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జులై05:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ నగరంలో మాలపల్లి ముజాయిత్ నగర్ కు చెందిన అభిబా కౌసర్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతు మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణను సంప్రదించగా వారు సీఎం సహాయ నిధికి సిఫార్సు చేయడం జరిగిందని తెలియజేసారు.సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన 4 లక్షల విలువ గల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తన మొదటి కర్తవ్యం అని ఏ ఒక్కరినీ అనారోగ్య సమస్యలతో బాధపడనివ్వకుండా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పౌరునికి చేరవేయడమే తన లక్ష్యం అని తెలియజేసారు. పేద, మధ్యతరగతి ప్రజలు మెరుగైన చికిత్సలకు ఆర్థిక భారం కాకుండా సీఎం సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న అత్యవసర పరిస్థితుల్లో తమని సంప్రదించవచ్చని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

# గవర్నమెంట్ హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు



నేలకొండపల్లి జూలై 5 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి మండల పరిధిలోని అనంత నగర్ గ్రామం వద్ద గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్. చెరువుమాదారం ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో ని విద్యార్థిని విద్యార్థులకు. నేలకొండపల్లి వైద్యాధికారి డాక్టర్. ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ముందు జాగ్రత్త చర్యలో భాగముగా హెల్త్ క్యాంపు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో భాగముగా విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్నచిన్న రుగ్మతలు ఉ న్నవారికి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారిడాక్టర్ ఎం డి. సన. వైద్యాధికారులు డాక్టర్ బి అర్జున్ గౌతమ్ వైద్యాధికారి చెరువు మాదారంపాఠశాలలో ఉన్న పిల్లలందరికీ పరిసరాల పరిశు భ్రత,వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. , హ్యాండ్ వాష్ టెక్నిక్ గురించి వివరించి , వర్షాకాలం గనుక దోమలు ఎక్కువగా వృద్ధి చెంది దోమలుకుట్టడం ద్వారాడెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉ న్నదని దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాగ్రత్తగా ఉండి ఏమైనా రుగ్మతలు వచ్చిన వెంటనే మీ స్టాఫ్ నర్స్ దివ్య ద్వారా మాకు సమాచారం ఇవ్వవలసిందిగా డాక్టర్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు వచ్చిన యెడల వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని పాఠశాల ప్రిన్సిపల్ కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గంగిశెట్టి శ్రీలత , హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ హెచ్ ఈ ఓ లు ఎస్.చంద్రశేఖర రావు , వీరన్న, కళాశాల ప్రిన్సిపల్ గంగిశెట్టి శ్రీలత స్టాఫ్ నర్స్ దివ్య. సిస్టర్స్ తాళ్లూరి రోహిణి వై. రాణి. పి భవాని. ఆశా కార్యకర్తలు కళావతి , ప్రభావతి , జ్యోతి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఇబ్రహీంపట్నం, జులై 5 (విజన్ ఆంధ్ర): చదరఘాట్ మలక్ పేట్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంచాల మండలం తిప్పాయిగూడ గ్రామంలో కేర్ ఆసుపత్రి వైద్యులు హెచ్ సీఓఓ ప్రవీణ్ యెద్దల, డాక్టర్ సీతారాం నాయక్ లు రోగులకు శనివారం ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాండు, కేర్ హాస్పిటల్ మేనేజర్ మచ్చ, ప్రభాకర్, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం పురోగతిపై సమీక్ష**

**సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై దిశా నిర్దేశం**

నిజామాబాద్, జూలై 05 : ( విజన్ ఆంధ్ర ) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, నివేశన స్థలాల క్రమబద్ధీకరణ అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని, లబ్ధిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా ఆర్థిక తోడ్పాటు కోసం అవసరమైన రుణాలు మంజూరు చేయిస్తూ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గత రెండు వారాలతో పోలిస్తే ఇళ్ల నిర్మాణాలలో ప్రగతి కనిపిస్తున్నప్పటికీ, మరింత పురోగతి సాధించేలా అకింత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్లు మంజూరీ పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.

కాగా, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో, ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, అందుబాటులో ఉన్న అన్ని ఫాగింగ్ యంత్రాలు వినియోగించేలా చూడాలన్నారు. అవసరమైన వాటికి తక్షణమే మరమ్మతులు జరిపించాలని, పిచికారీ మందులు పంచాయతీలలో సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచి నీటి వనరులలో గంబుషియా చేప పిల్లలను వదలాలని, మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడైనా మలేరియా, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే, సత్వరమే స్పందించి పరిసర ఇళ్లల్లో ఫాగింగ్, పిచికారి చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీచోట ఫ్రైడే – డ్రైడే కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.

వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని, అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. ఈ ఏడాది 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. గత సంవత్సరం నాటిన మొక్కలను విధిగా పరిశీలిస్తూ, వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ చర్యలను పక్కాగా చేపడుతూ, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేలా, ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు, తద్వారా ఎక్కువ వేతనం లభించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వన మహోత్సవం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, పండుగ వాతావరణంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాగా, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి ప్రొసీడింగ్ లు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు పెనుముప్పు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు



జహీరాబాద్ జులై 05 (విజనఆంధ్ర): జహీరాబాద్ నియోజకవర్గము తీన్మార్ మల్లన టీమ్, మరియు బీసీ నాయకుల ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన రాసిన 'బీసీలకు పెనుముప్పు' 'ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల, 'శాసనమండలిలో ప్రజా గొంతుక 'అనే పుస్తకాలను శనివారం పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం పుస్తకావిష్కరించిన బీసీ నాయకులుల్ల విద్యా, ప్రభుత్వ రంగాల్లో బీసీ బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని రిజర్వేషన్ వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాసిన పుస్తకంలో చాలా విషయాలు వాస్తవాలుగా ఉన్నాయని వారు రాసిన పుస్తకం ప్రజల్లో చైతన్యం తెచ్చేలా ఉన్నా అన్నారు. అన్ని రంగాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు వారు తమ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ నర్సింహ, హనుమంత్, బీసీ నాయకులు డా. పెద్దగొల్ల నారాయణ, బీసీ తాలూకా కోర్ కమిటీ సభ్యులు కె. నర్సింలుముదిరాజ్ . ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, బీసీ నాయకురాలు జ్యోతి పండాల్, పి. అశోక్, పి. శేఖర్,తాలూకా బీసీ కోర్ కమిటీ సభ్యులు విశ్వనాథ్ యాదవ్, శ్రీకాంత్, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నా తెలుగు భాష పుస్తకావిష్కరణ



జహీరాబాద్ జులై 05 (విజనఆంధ్ర): సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పట్టణ పరిధిలోని పద్మశాలి భవనంలో మాణిక్ ప్రభు పాఠశాల ఆవరణలో శనివారం నా తెలుగు భాష అనే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి జహీరాబాద్ సీనియర్ సివిల్(జడ్జ్) న్యాయమూర్తి గంటా కవితా దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా తెలుగు భాష అనే పుస్తకాన్ని రచయిత పివి భైరవన్ శర్మ రాశారు. ఈ కార్యక్రమం సమాచార్ న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా న్యాయమూర్తి గంటా కవితదేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాని ప్రారంభించి నా తెలుగు భాష అనే పుస్తకాని ఆవిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి గంటా కవితా దేవి మాట్లాడుతూ ముందుగా మాణిక్ ప్రభు పాఠశాల క్యారస్పాండెంట్ వెంకటయ్య ను అభినందించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉపాధ్యాయులను, తల్లి తండ్రులకు మంచిపేరు తేవాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పది సంవత్సరాలు కష్టపడి చదివితే విద్యార్థుల జీవితాలు మంచి స్థాయిలో ఉంటారని, విద్యార్థులు మీ సంతకం గురించి వేరేవారు ఎదురుచూతారో అపోయుడు విద్యార్థులు సక్సెస్ అవుతారని అన్నారు. అనంతరం రచయిత భైరవన్ శర్మను న్యాయమూర్తి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ లు వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ షేక్ మహేబూబ్, హరికృష్ణ, ఆకాష్, మహా రుద్రాయ స్వామి, సంజీవ్ కుమార్, అత్తర్, రాజేందర్, యువరాజ్, మధు మాణిక్ ప్రభు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లినేలకొండపల్లిలో ని శ్రీ పార్వతీసమేత

# ఉత్తరేశ్వరస్వామిదేవస్థానంనూతనపాలకవర్గప్రమాణ స్వీకారం



నేలకొండపల్లి జూలై 5 విజన్ ఆంధ్ర ప్రతినిధి నేలకొండపల్లిలో శనివారం శ్రీ పార్వతీ సమేత ఉత్తరేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం స్థానిక ఆలయంలో జరిగింది. పాలకమండలి చైర్మన్ గా మార్తి చంద్రమౌళి. సభ్యులుగా సామల కోటేశ్వరరావు. చిట్టెం శెట్టి వెంకటేశ్వర్లు. కొమ్మున బోయిన సీతారాములు. రాజ్యపుత్ర సీతారాం సింగ్. పగిడి కత్తుల సుజాత. లింగం శ్రీను. చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి దయాకర్ రెడ్డి. ముఖ్యఅతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మీ పాలకవర్గం దేవాలయానికి మంచి పేరు తేవాలని. భక్తులకి దేవునికి సేవ చేసుకోవాలని ఆయన చెప్పారు. నిత్యం భక్తులకు అందుబాటులో ఉండాలని పండుగల సమయాలలో మీరు ముందుండి శుభకార్యాలు జరిపించాలని దయాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరు భద్రయ్య, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

## సంతాపం వ్యక్తం చేసిన బీసీ సాధికారత సంఘం నాయకుడు పొలాస నరేందర్



వేములవాడ జులై 5 (విజన్ ఆంధ్ర) టీవీ9 సిరిసిల్లా రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని బీసీ సాధికారత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, గర్దాస్ ప్రసాద్ ఒక సమర్థవంతమైన జర్నలిస్టుగా, ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారన్నారు. వివాదాలకు తావులేకుండా మీడియా బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రసాద్ ఒక మార్గదర్శిగా నిలిచారు, అని పేర్కొన్నారు. ప్రసాద్ మీడియా రంగానికి తీరని లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. సిరిసిల్లా, వేములవాడ ప్రాంతాల్లో జర్నలిస్టుగా ప్రసాద్ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని, అధికారులతో, ప్రజలతో, వివిధ రాజకీయ నాయకులతో ఆయన మంచి సంబంధాలు కొనసాగించారని నరేందర్ గుర్తు చేశారు.

# అర్చక సంఘం అధ్యక్షుడుగా శ్రావణ్ కుమార్ ఆచార్యులు...



తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా ఏటూరి శ్రావణ్ కుమార్ ఆచార్యులు నియామకం

గోదావరిఖనిరూరల్, పెద్దపల్లి. జూలై, 5(విజన్ఆంధ్ర)పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో
తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పేరంబుదూరు శ్రీకాంత్ ఆచార్యులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాండూరి దామోదరచార్యులు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా ఏటూరి శ్రావణ్ కుమార్ ఆచార్యులను నియమించి, శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏటూరి శ్రావణ్ కుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల అధ్యక్షులు రుద్రపట్ల సత్యనారాయణశర్మ, కరీంనగర్ ఉమ్మడి జిల్లా, మండలాల అధ్యక్షులు పాల్గొని
ఏటూరి శ్రావణ్ కుమార్ ఆచార్యులకు అభినందనలు తెలియజేశారు.

# ఓటర్ జాబితా నుండి మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పేరు తొలగింపు

## సంగీత నిలయానికి నోటీసులు అతికించిన అధికారులు



వేములవాడ జులై 5 (విజన్ ఆంధ్ర) మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ఓటర్ లిస్టు నుండి ఓటు హక్కును తొలగిస్తూ వారి స్వగృహానికి ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి సిబ్బంది నోటీసులు అతికించారు.. గత కొన్నీ రోజుల క్రితం పౌరసత్వ వివాదం కేసులో ఉన్నత న్యాయస్థానం భారతదేశ పౌరుడు కాదు అని జర్మనీ పౌరుడు అని నిర్ధారిస్తూ ఇచ్చిన విషయం విధితమే..

2009 లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు చెన్నమనేని రమేష్ బాబు భారతీయుడు కాదని అతను అక్రమ మార్గాల ద్వారా ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాడని దానిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా వారు విచారణ చేపట్టి రమేష్ బాబు భారతీయ పౌరుడు కాదని జర్మనీ పౌరుడు అని తీర్పు ఇవ్వడం జరిగింది..

గతంలో 2013 లో హై కోర్టు రమేష్ బాబు ఓటర్ జాబితాలో అక్రమంగా తన పేరును నమోదు చేసుకున్నట్లుగా తీర్పు ఇవ్వడం జరిగింది..

రాష్ట్ర హైకోర్టు చెన్నమనేని రమేశ్ జర్మనీ పౌరుడైనని నిర్ధారించినందున ఎన్నికల ఓటర్ జాబితా నుండి ఫామ్ 7 ప్రకారం పేరును తొలగిస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై 02 తేదీ లోపు సమాధానం ఇవ్వాలని వేములవాడలోని నివాసానికి ఇటీవల నోటీస్ అంటించిన రెవెన్యూ అధికారులు...

ఓటర్ జాబితా నుండి పేరు ను తొలగిస్తూ రమేష్ బాబు నివాసానికి నోటీస్ అంటించిన అధికారులు...

# మిర్చికి ప్రత్యామ్నాయ పంటలు

**› ఎరువులపై అందోళన వద్దు...**
**› అవసరాలకు అదనంగానే స్టాక్**
**› జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య**

కారేపల్లి,జులై 05(విజన్ ఆంధ్ర) మిర్చిపంట దిగుబడి తగ్గటం రేటు హెచ్చుతగ్గులతో ఈ ఏడాది మిర్చి పంట విస్తీర్ణం తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారని జిల్లావ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య అన్నారు. శనివారం కారేపల్లి మండలంలో పంటలను పరిశీలన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటను జూన్ చివరి మాసం వరకు వేశారన్నారు. జిల్లాలో పత్తి విస్తీర్ణం సుమారు 2.50 లక్షల ఎకరాలు సాగు చేశారని తెలిపారు. మిర్చి తగ్గించి పత్తి సాగు పెరిగిందన్నారు. ఎరువులు అవసరాలకు మించి అందుబాటులో ఉంచాలని రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత నాల్గు ఏండ్ల ఎరువుల అవసరాలను బేరిజూ వేసి ఎరువులను నిల్వ ఉంచటం జరిగిందన్నారు. రైల్వే లేక్ పాయింట్ ఖమ్మం నుండి పందిళ్లపల్లికి మార్చటం వలన మార్చి,ఏప్రిల్ మాసంలో యూరియాకు కొంత ఇబ్బంది వచ్చినా దానిని అధికమించామన్నారు. జూల్కై అవసరాలకు సరిపడ యూరియా అందుబాటు ఉందని,అగష్టు మాసం అవసరాలకు తగిన ఎరువులను దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సీజన్ మొత్తానికి సరిపడ ఎరువులను ఒకేసారి తీసుకోకుండా ప్రస్తుత అవసరాలకు సరిపడి మాత్రమే తీసుకోవాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని రైతులకు సూచించారు. నానో యూరియా,డీఏపీతో ఎరువు వృధాకాకుండా మొక్కలకు సరిపడ అందుతుందన్నారు. దీంతో రైతుకు పెట్టుబడి తగ్గటంతో పాటు పంటకు మంచిదన్నారు. ఎరువులను ఎంఆర్‌పీ ధరలకు మించి అమ్మినా, బ్లాక్ చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డీఏవో వెంట ఏవో బీ.అశోక్‌కుమార్,ఏఈవో బీ.నరేష్,సొసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు, రైతులు పాల్గన్నారు.






## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్

వేములవాడ జులై 5 (విజన్ ఆంధ్ర) ఉత్తమ వైద్య సేవలందించడంలో విశేషంగా పేరు సంపాదించిన వేములవాడ పట్టణానికి చెందిన డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్‌కు గొప్ప గౌరవం దక్కింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. సామాజిక బాధ్యతతో కూడిన వైద్య సేవలను అందిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్యం అందించేందుకు నిరంతరం కృషి చేస్తూ వచ్చిన డా. సంతోష్ కుమార్‌కు ఈ గౌరవం లభించడం వైద్య వృత్తికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. వేములవాడ పట్టణంలోనూ ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. ఆయన సేవల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని స్థానికులు ప్రశంసలతో ముంచెత్తారు.

# సంక్షేమ వసతి బాలికల పాఠశాలల తనిఖీ

## జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




గద్వాల జూలై 05(విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉత్తమమైన భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం మౌలిక వసతులు,నాణ్యమైన విద్యా వాతావరణంపై దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శనివారం గద్వాల్ మండలంలోని దౌదార్‌పల్లి, పరుమాల సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి బాలికల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు, వారికి సరిపడా బెడ్స్ (మంచాలు), మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా లేదా అని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, ఫలితాలు ఎలా వస్తున్నాయి అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు..విద్యార్థినిలు నిద్రించే గదుల్లోకి వెళ్ళి బెడ్స్, ఆహార పదార్థాలు,వంట గదులు, మరుగుదొడ్లు, పాఠ్య పుస్తకాలు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని,అట్టి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. విద్యార్థులు అన్ని క్రీడల్లో పాల్గొని ప్రతిభను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇందుకోసం పాఠశాలలో నాణ్యమైన క్రీడాసామగ్రి, అవసరమైన సౌకర్యాలు, అన్ని క్రీడలకు అనుకూలమైన మైదాన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పకుండా యూనిఫాం ధరించాలని తెలిపారు. అన్ని పుస్తకాలు ప్రతి విద్యార్థికి సమంగా అందేలా పంపిణీ చేయాలని సూచించారు. హాస్టల్లో డైట్ ప్లాన్ అమలును పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో బాగా చదివి, మంచి స్థాయికి ఎదిగి,తాము చదువుకున్న పాఠశాలలు, కళాశాలలకు గౌరవం తీసుకురావడమే కాకుండా,తమ భవిష్యత్తు కోసం సహకరిస్తున్న ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలివేలు, అనీల,పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం

నర్సాపూర్ 5జులై (విజన్ఆంధ్ర) నియోజకవర్గం లోని హత్నూర మండలం సిరిపురం గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో లిజెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో శనివారం నాడు అనగా 05/07/2025 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకులి ఈ ఉచిత శిబిరం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా 306 మంది చూయించుకోగా అందులో 70 మంది అడ్మిషన్స్ అయ్యారు వారికి సోమవారం రోజు బస్సు పంపించడం జరుగుతుంది. ఆ బస్సులో వెళ్లి వారికి అవసరం ఉన్న చికిత్సను చేయించుకోబడుతుంది. ఈ ఉచిత క్యాంపు ఘనంగా నిర్వహించడం జరిగింది మిగతా పేషంట్లకి వారికి కావలసిన సిరప్స్, టాబ్లెట్లు, చిన్నపిల్లల మందులు ఇవ్వడం జరిగింది. ఇంతటి ఘనవిజయాన్ని అందించడానికి తోడ్పడిన వారిలో మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ గారు, శ్రీకాంత్ రెడ్డి, సంగనగారి నగేష్ గౌడ్, %౦% రంగారెడ్డి, దగ్గు బిక్షపతి, కొల్చల్ మే లచ్చయ్య, మల్లారెడ్డి హాస్పిటల్సుండి క్యాంప్ ఇంచార్జ్ %ఎం% మహ్మద్ డాక్టర్లు 6 మంది వారిలో జనరల్ జనరల్ ఫిజీషియన్ 2 ఆర్థో ఒకరు కంటి వైద్యులు ఒకరు ఇద్దరు పీజీ డాక్టర్లు స్టాఫ్ ఒక పదిమంది పాల్గొన్నారు

## అనుమతి లేకుండా ఆక్సిజన్ ఇచ్చే భారీ వృక్షాలు నరికి వేత

**వడ్డేపల్లి నుండి రేండ్ల గూడ వరకు ఇదే తంతు**

నర్సాపూర్ 5జులై (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ వడ్డేపల్లి గ్రామం నుండి జిన్నారం వెళ్లే రహదారి విరుపక్కల భారీ వృక్షాలను నరికి వేస్తున్న దుండగులు ఎలాంటి అనుమతులు అనుమతి లేకుండా ఆక్సిజన్ ఇచ్చే భారీ వృక్షాలు నరికి వేస్తున్నారు విద్యుత్ అధికారులు. ఒక ఫామ్ హౌస్ కి విద్యుత్ లైన్ వేయడానికి సుమారు 4 కిలోమీటర్లు రోడ్డు పొడవునా చెట్లను నరుకుతున్నారు. ఒక్కరికి లాభం చెయ్యడానికి ఇంత పెద్ద చెట్లను ఎలా నరుకుతారని స్థానికులు మండి పడుతున్నారు. కరోన కాలంలో ఆక్సిజన్ దొరక క మనం ఎంత ఇబ్బంది పడ్డామో అందరికి తెలిసిందే. అప్పుడు ఈ చెట్ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు స్వచ్ఛ మైన గాలి, ఆక్సిజన్ పీల్చుకోవడం వల్ల ఎంతోమంది బ్రతికి భయట పడ్డారు. అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్ల ను ఎలా నరుకుతున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి నుంచి గాని, అటవీశాఖ నుండి కానీ ఈ చెట్లను నరికెందుకు అనుమతులు పొందలేదని తెలుస్తుంది. ఇప్పటికైన చెట్లను నరుకడం ఆపక పోతే ప్రజల నుంచి తిరుగు బాటు తప్పదని హెచ్చరిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం



కారేపల్లి,జూలై 05(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులతో శనివారం ఎంపీడీవో సురేందర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇండ్లు మంజూరైన వారు వెంటనే ముగ్గురు పోసి నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. కొత్తగా 390 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రణాళికను రూపొందించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సూచించారు. ఇవి కేవలం గిరిజనులకు మాత్రమే అర్హత కలిగి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మరొక 250 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పెంపుదలను త్వరితగతిన పూర్తి చేసి జాబితాను అందజేయాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు,సైడ్ డ్రైనేజీలు శుభ్రం చేసేందుకు,వీధుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుటకు గ్రామపంచాయతీ కార్యదర్శిలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,ఏపీఓపి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రేగొండ రైతు భవన్ లో సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

రేగొండ జూలై 5 (విజన్ ఆంధ్ర) భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం 54 మందికి లబ్ధిదారులకు 67 లక్షల 70 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. పంపిణీ చేసినారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...
అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.
మానవతాదృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలుస్తుందన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రేగొండ తాసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ప్రమదాదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, పి ఎస్ సి ఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, ఓబీసీ మండల అధ్యక్షులు పొనుకోటి వీరబ్రహ్మం, కోటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శికి సమ్మె నోటీసు ఇచ్చిన సిపిఎం మండల కార్యదర్శి విజయ్ కుమార్

అలంపూర్ జూలై 05 (విజన్ ఆంధ్ర) రాజోలి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఖాజావలి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్యకి ఈనెల 9వ తారీఖున జరిగే దేశ వ్యాప్త సమ్మె సంబంధించి నోటీస్ ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ మండలంలోని అంగన్వాడి, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, హమాలీ యూనియన్ కార్మికులు, పంచాయితీ పారిశుద్ధ కార్మికులు ఈ నెల 9వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. మనపాడు, వడ్డేపల్లి, రాజోలి మండల సంబంధించిన కార్మికులందరూ శాంతినగర్ పట్టణానికి చేరుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు లక్ష్మన్న, కృష్ణ, రవి, నడిబన్న, తిప్పన్న, బీచుపల్లి, తదితరులు పాల్గొన్నారు.

## నాడు బాల కార్మికుడు నేడు డాక్టరేట్ పట్టా సాధించిన కొండనాగుల వాసి పరమేష్

అచ్చంపేట జూలై 5( విజన్ ఆంధ్ర) బాల కార్మికుడి నుంచి డాక్టరేట్ పట్టా సాధించిన నల్లమల్లవాసి బల్మూర్ మండలం కొండనాగుల గ్రామానికి చెందిన చింత పరమేష్ ను శుక్రవారం కొండనాగుల గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులు ఘనంగా సన్మానించారు పరమేష్ పాఠశాలకు వెళ్లి కొంతకాలం మధ్యలో బడి మానివేసిన తర్వాత బాల కార్మికుడిగా 14 సంవత్సరాల తర్వాత పాఠశాలలో చేరి ఇంటర్మీడియట్ డిగ్రీ పూర్తి చేసుకొని ఉస్మానియా యూనివర్సిటీలో జియాలజీలో డాక్టరేట్ పొందడం జరిగింది అతని తల్లిదండ్రులను పరమేశును గ్రామస్తులు శాలువులతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికుడు స్థాయి నుంచి డాక్టర్ పట్టా పొందడం గర్వించదగ్గ విషయమని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావడం పరిశుద్ధత విషయం అన్నారు అదేవిధంగా సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచాడని పలువురు అతని అభినందించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఉమామహేశ్వర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్టాఫ్ విద్యావంతులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



ఉమా మహేశ్వరంలో నేడు నిత్యా అన్నదానం కార్యక్రమం నిలిపివేత

# తొలి ఏకాదశి సందర్భంగా కొండపైకి బస్సుల సౌకర్యం, ఏర్పాటు

**ఈవో శ్రీనివాసులు**

అచ్చంపేట జూలై 5( విజన్ ఆంధ్ర) శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో నేడు ఆదివారం నిత్య అన్నదాన కార్యక్రమం నిలిపివేయడం జరుగుతుందని ఈవో శ్రీనివాసులు తెలిపారు ఆదివారం ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి పండుగ పర్వదినాన సందర్భంగా నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు అదేవిధంగా తొలి ఏకాదశి సందర్భంగా భక్తులకు కొండ క్రింది నుంచి ఉమామహేశ్వరం కొండపైకి భక్తులకు యాత్రికులకు అచ్చంపేట డిపో వారిచే ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపడం జరుగుతుందని భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొండ కింది నుంచి కొండపైకి ఆర్టీసీ బస్సులలో చేరుకొని ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆయన కోరారు భక్తులు దేవస్థానం వారికి ఆర్టీసి ఇబ్బందికి పోలీసు సిబ్బందికి సహకరించాలని ఈవో కోరారు తొలి ఏకాదశి సందర్భంగా ఉమా మహేశ్వర పుణ్యక్షేత్రంలో భక్తుల దర్శనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు అదేవిధంగా



పుణ్యక్షేత్రంలో స్వామివారికి విరాళాలు అందించేందుకు ఇతర సేవా కార్యక్రమాల కోసం భక్తుల సౌకర్యం కోసం ఆన్లైన్ మీసేవ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఆదివారం ఆలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు

# 1983 - 84 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 42 ఏళ్ల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## - ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికను అందజేసిన విద్యార్థులు




మద్దిరాల,జూలై 05(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1983-1984 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం మద్దిరాల మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. 42 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి పూల మాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులతో ఆత్మీయంగా మాట్లాడుతూ ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ సరదాగా గడిపారు.దాదాపు 40 ఏళ్ల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు ఇంద్రసేనా రెడ్డి, సోమయ్య, జయప్రకాష్, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,పూర్వ విద్యార్థులు వనమాల నాగేశ్వర్ రావు, షేక్ షబ్బీర్, శేరి కరుణాకర్ రెడ్డి,పొలిశెట్టి లింగమూర్తి,గూడ వెంకట్ రెడ్డి, ఎం డి. యూసుఫ్,మహంకాళి ఉప్పలయ్య, ఆకుల మల్లయ్య, మామిడి వెంకన్న, వెంకటేశ్వర్లు,దారంలింగమూర్తి, శ్రీరంగనాయకీ, వి. జ్యోతి, ఎస్. నాగమణి, బి. లీలావతి,కె. శోభారాణి, తదితర మిత్రులు పాల్గొన్నారు.

# సిగాచి ప్రమాద బాధితులకు సీఐటీయూ ఆర్థిక సహాయం

**- గల్లంతైన11 కుటుంబాలకు 5 వేల చొప్పున సాయం**

**- బాధితులకు అండగా ఉంటాము- చుక్క రాములు**

జహీరాబాద్ జూలై 05 (విజనఆంధ్ర) : సిగాచి పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో బాధితులైన వారి కుటుంబాలకు సంగారెడ్డి జిల్లా సిఐటియు అనుబంధ యూనియన్లు ఆర్థిక సహాయం అందజేసి మేమున్నామంటూ భరోసా కల్పించింది. సిగాచి పరిశ్రమలు జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకు ఆనవాళ్లు లభించకుండా గల్లంతైన 11 మంది కార్మికుల కుటుంబాలకు సంబంధించిన వాళ్ల కు దిక్కులేని పరిస్థితి లో ఉన్నారు. కనీసం చేతి ఖర్చులకూ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నందున సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సారథ్యంలో వివిధ కంపెనీల యూనియన్స్ సహకారం తో ఒక్కో కుటుంబానికి రూ 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. పాశమైలారం ఐలా భవన్ వద్ద బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరామర్శించారు..
ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్మికుల్ని ఆదుకోవాలని సదుద్దేశంతో ఆనవాళ్లు లభించని కార్మికుల కుటుంబాలకు సిఐటియు యూనియన్ శాండ్విక్ పరిశ్రమ నుంచి 20000, తోషిబా పరిశ్రమ యూనియన్ నుండి 15,000, సిబిఎల్ పరిశ్రమ యూనియన్ నుంచి 10000, కిర్బీ పరిశ్రమ యూనియన్ నుంచి 10000 వేల చొప్పున మొత్తం రూ.55000 ఆర్థిక సహాయాన్ని కార్మికుల కుటుంబాల సభ్యులకు అందించడం జరిగిందన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 50 మంది వరకు మరణించడం చాలా విశాధాకరమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం లాభాపేక్ష కోసం అను స్కిల్డ్ కార్మికులతో పనిచేయడంతో పాటు కాలం



తీరిన రియాక్టర్లు ఇతర పరికరాలను వాడడం వల్లే పరిశ్రమల్లో తరచు ప్రమాదంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమల నిర్వహణలో జరుగుతున్న లోపాలపై తనిఖీలు చేయకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వలన పెట్టుబడిదారుల ఇష్టారాజ్యంగా మారిందని ఆయన దిగబెట్టారు. ఫ్యాక్టరీలను తనిఖీ చేయాల్సిన అధికారాలను తగ్గించడం వల్ల యజమానులకు మారిందన్నారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమల్లో డ్రైవర్లు రియాక్టర్లు పేలి సంభవించిన ప్రమాదాల్లో కార్మికులు బిడ్డల్లాగా బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోనే భూపాల్ గ్యాస్ ప్రమాదం తర్వాత ఎంత ప్రాణం నష్టం జరిగినా సంఘటన కేవలం సిగాచి పరిశ్రమదేనని గుర్తు చేశారు. ప్రజల కుటుంబాలను ఆదుకోవడంలో యాజమాన్యం చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు ఇప్పటివరకు ఆచూకీ లభించని కుటుంబాలు ఐదు రోజులుగా పరిశ్రమ చుట్టూ అడిగోప్పులు కాస్తున్న వారిని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి, బాగారెడ్డి తోషిబా యూనియన్ ప్రధాన కార్యదర్శి అనంత్రావు యూనియన్ల నాయకులు మనోహర్ ప్రసన్న సురేష్ విట్టల్ సంతోష్ మదన్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.